క్లుప్తంగా

అవార్డుతో మరింత బాధ్యత పెరిగింది



అవార్డు అందుకుంటున్న సర్పంచ్ భాగ్యలక్ష్మి

అల్లాదుర్గం(మెదక్): గ్రామ పంచాయతీకి జిల్లా స్థాయిలో అవార్డు రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని చెవెళ్ల సర్పంచ్ భాగ్యలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ కుటుంబానికి రాజకీయాల్లో 30ఏండ్ల అనుభవం ఉందన్నారు. అల్లాదుర్గం జెడ్పీటీసీ సహకారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు.

బీడీ కార్మికులకు భవనం నిర్మిస్తా



మాట్లాడుతున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్): కాంగ్రెస్ అధికారంలో కొస్తే బీడీకార్మికులకు భవనం నిర్మిస్తానని దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఆత్మగౌరవ యాత్రలో భాగంగా ఇబ్రహీంపూర్‌లో శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేవిధంగా బీడీ కార్మికులు కృషిచేయాలన్నారు. ఈ ర్యక్రమంలో శ్రీనివాస్, వడ్ల నవీన్, అన్నం అంజనేయులు, దితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



రికార్డులు తనిఖీ చేస్తున్న సూపర్‌వైజర్ శశికళ

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శశికళ ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు, పిల్లలు, తల్లుల హాజరు పరిశీలించారు. ఆరోగ్యలక్ష్మీ ఒక్కపూట భోజన వివరాలు తెలుసుకున్నారు. గర్భిణులు, బాలింతల్లో రక్తహీనతను నివారించేందుకు ఆకుకూరలు, పాలు, కోడిగుడ్లు ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు. తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అంగన్‌వాడీ టీచర్ రజియాసుల్తాన పాల్గొన్నారు.

ఎనగండ్ల వాసికి దళిత యువరత్న అవార్డు

కొల్చారం(నర్సాపూర్): ఎనగండ్ల గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ సుమలత భర్త బాబుకు యువరత్న అవార్డు లభించింది. గురువారం బాబు విలేకరులతో మాట్లాడుతూ బుధవారం హైదరాబాద్‌లో జరిగిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా దళిత యువరత్న అవార్డు అందజేసినట్లు తెలిపారు. ఉత్సవాల కమిటీ చైర్మన్ మేడి పాపయ్య అవార్డు అందజేశారన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన



వీరోజపల్లిలో ఉపాధి హామీ పనులు పరిశీలిస్తున్న ఏపీఓ సుధాకర్

పెద్ద శంకరంపేట (మెదక్): పేట మండలంలో ఉపాధి హామీ పనులను ఈజీఎస్ ఏపీఓ సుధాకర్ గురువారం పరిశీలించారు. వీరోజిపల్లి, రామోజీ పల్లి, జూకల్ గ్రామాల్లో రికార్డులను పరిశీలించి కూలీలు చేసే పనులపై అవగాహన కల్పించారు. ఎఫ్ఏ భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

కౌడిపల్లి(నర్సాపూర్): వాతావరణ మార్పులతో వరి పంటలో తెగులు, చీడపీడలు సోకే అవకాశం ఉందని ఏఓ స్వప్న రైతులకు సూచించారు. గురువారం కౌడిపల్లిలో రైతుల వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు రోజులపాటు మబ్బులు కమ్ముకుని ఉండటంతో వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. వాతరవణ మార్పులతో వరిలో మెడవిరుపు తెగులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. ఏఈఓ రాజశేఖర్‌గౌడ్ రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధనకు రామాయంపేటలో దీక్షలు కొనసాగుతున్నాయి. డివిజన్ ప్రకటించేవరకు తాము దీక్షలు విరమించబోమని అఖిలపక్షం నాయకులు ప్రకటించారు.

ఘనంగా హనుమాన్ జయంతి



మెదక్ మున్సిపాలిటీ: పంచముఖి హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



చిలప్‌చెడ్(నర్సాపూర్): అంతారంలో వేడుకలో యువకులు



శివ్వంపేట(నర్సాపూర్): నూతన ఆలయ విశేషాలను న్యాయమూర్తికి వివరిస్తున్న చైర్మన్



రామాయంపేట(మెదక్): రామాయంపేటలోని హనుమాన్ ఆలయంలో అన్నదానంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట(మెదక్): ఆంజనేయ స్వామి ఒక బలం, ఒక ధైర్యమని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. రాజరాజేశ్వర సీతారామాంజనేయ నవగ్రహ సంతోషిమాత దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా జరిగిన పూజలో ఆమె పాల్గొన్నారు. అన్నదానంలో భక్తులకు భోజనం వడ్డించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్మన్ జితేదర్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నర్సాపూర్: గురువారం హనుమాన్ జయంతిని పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో నిర్వహించారు. శోభాయాత్రలో మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, తెలంగాణ పీసీసీ డెలిగేట్ ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): పాపన్నపేటలోని హనుమాన్ ఆలయంలో విశ్వనాథశర్మ ప్రత్యేక పూజలు చేశారు.

నిజాంపేట(మెదక్): నిజాంపేట హనుమాన్ దేవాలయంలో హనుమాన్ సేవ సమితి సభ్యులు పాలాభిషేకం నిర్వహించారు.

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేశారు.

పెద్దశంకరంపేట (మెదక్): పెద్దశంకరంపేటలోని రామాలయం, విఠలేశ్వర ఆలయం, మాణిక్ ప్రభు ఆలయం, తిరుమలపురం హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బజరంగ్ దళ్, హిందూసేన ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. తిర్మలాపురం ఆంజనేయస్వామి ఆలయంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఎంపీటీసీ వీణా సుబాష్ గౌడ్, ఆర్యన్ సంతోష్, ఆలయ కమిటీ సభ్యులు కందుకూరి రవిందర్, రాగం శ్రీనివాస్, తదితరులున్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లిలో రాజేశ్వరశర్మ, వెల్మకన్నలో మెట్టురాములు, బూరుగడ్డ, రాయిలాపూర్‌లలో పూజలు నిర్వహించారు. సొసైటీ వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, రాజిరెడ్డి, గొల్ల శ్రీనివాస్, జగన్, సర్పంచ్ రాజేందర్ పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): కొల్చారంలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు.

తూప్రాన్: తూప్రాన్‌లో పూజారి శలాక ఆత్రేయశర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రవీందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్, కాళ్లకల్, పర్కిబండ, జీడిపల్లిల్లో నిర్వహించిన శోభయాత్రలో సర్పంచ్ నత్తి మల్లేశ్ పాల్గొన్నారు. ఎస్ఐ సందీప్‌రెడ్డి సిబ్బందితో బందోబస్తు చేపట్టారు.

మెదక్ మున్సిపాలిటీ: మెదక్‌లోని గోసముద్రం పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ మాలాధారణ స్వాములు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఏడుపాయల ఆలయ కమిటీ చైర్మన్ బాలాగౌడ్, మెదక్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ రాగి అశోక్, కౌన్సిలర్లు భిమరి కిశోర్, ఆవారి శేఖర్, ఆర్కెశ్రీనివాస్, లింగారెడ్డి పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామిని నర్సాపూర్ కోర్టు న్యాయమూర్తి అనిత దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, ఈఓ శ్రీనివాస్, ప్రధాన అర్చకులు దేవాదత్తశర్మ తదితరులు పాల్గొన్నారు. శివ్వంపేటలో యువకులు బైక్ ర్యాలీలు నిర్వహించారు.



మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్‌లో హనుమాన్ శోభ యాత్ర



అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గంలోని హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



పాపన్నపేట(మెదక్): పాపన్నపేటలో హనుమాన్ పూజలు చేస్తున్న భక్తులు



నిజాంపేట(మెదక్): నిజాంపేటలో హనుమాన్ జయంతిలో భక్తులు



పెద్దశంకరంపేట (మెదక్): పెద్దశంకరంపేటలో హనుమాన్ ఆలయంలో భక్తుల పూజలు



కౌడిపల్లి(నర్సాపూర్): వెల్మకన్నలో హనుమాన్ ఆలయంవద్ద అన్నదానం

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



కంటి పరీక్షలు చేయించుకుంటున్న సర్పంచ్ శంకర్

చిలప్‌చెడ్(నర్సాపూర్): ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండో విడత కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వినోదరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. గురువారం గన్యాతండాలో వారు కంటివెలుగు శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న రోగులకు కంటివెలుగు ఓ వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాట్ల శంకర్, కార్యదర్శి నిర్మల, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే కుట్ర

మనోహరాబాద్(తూప్రాన్): ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలనే బీజేపీ కుట్ర పన్నుతుందని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పురం మహేశ్ అన్నారు. గురువారం మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి పరీక్షలపై బీజేపీ కుట్రలు సాగవని, బీఆర్‌ఎస్‌ను అడ్డుకునేందుకు ఇలాంటి కుట్రలు పనిచేయవన్నారు. మల్లారెడ్డి, బాలేష్‌యాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా దత్త పౌర్ణమి



దత్తాత్రేయ దేవాలయంలో పూజలు

మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్‌లోని దత్తాత్రేయ దేవాలయంలో గురువారం పౌర్ణమి వేడుకలను భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తుల సౌకర్యార్థం సర్వీస్‌గౌడ్ అన్నదానం చేశారు.

ఢిల్లీలో మహాయాగం

శివ్వంపేట(నర్సాపూర్): విశ్వశాంతికి ఢిల్లీలో శివ్వంపేటకు చెందిన వేద పండితుడు, బగలాముఖీ ఉపాసకులు వెంకటేశ్వరశర్మ గురువారం పూజలు నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

◆ **తైబజార్ వేలం వాయిదా**

మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్ గురువారం తైబజార్ వేలం ఎంపీఓ లక్ష్మీనర్సయ్య ప్రారంభించారు. దీంతో వేలం కనీస ధర రానందుకు సోమవారానికి వాయిదా వేసినట్టు వారు పేర్కొన్నారు. సర్పంచ్ నత్తి మల్లేశ్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పురం మహేశ్, ఇన్‌చార్జి ఉప సర్పంచ్ తుమ్మల రాజు, కార్యదర్శి శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

◆ **నోటు పుస్తకాలు, బ్యాగులు అందజేత**

కొల్చారం(నర్సాపూర్): కొల్చారంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో ఒకటి నుంచి ఏడోతరగతి చదువుతున్న 45 మంది విద్యార్థులకు ఎస్ఆర్ఐ మక్సూద్ సలీం బ్యాగులు, నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నశీరొద్దీన్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఖదీర్ మక్సూద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఎంసీ కమిటీ ఉపాధ్యక్షుడు రషీద్, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

◆ **జప్తిశివునూర్‌లో బలగం సినిమా ప్రదర్శన**

రామాయంపేట(మెదక్): జప్తిశివునూర్‌లో గురువారంరాత్రి పంచాయతీ పాలకవర్గం బలగం సినిమాను ప్రదర్శించారు. సర్పంచ్ షేక్ షరీఫ్, ఎంపీటీసీ సుజాత, పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్తులు వీక్షించారు.

◆ **ఎంపీ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక**

చేగుంట(తూప్రాన్): ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో మక్కరాజీపేటకు చెందిన బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. మక్కరాజీటకు చెందిన మొగులయ్య, కుమార్, జింక శ్రీకాంత్ పార్టీలో చేరారు. సర్పంచ్ శ్రీనివాస్, జింక శ్రీనివాస్, సత్తిరెడ్డి, యాదవరెడ్డి, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ **జాగ్రత్తలు తీసుకోవాలి**

చేగుంట(తూప్రాన్): మారుతున్న వాతావరణ పరిస్థితి దృష్ట్యా వరి పంటలకు అగ్గి తెగులు సోకే అవకాశం ఉందని వ్యవసాయ అధికారి హరిప్రసాద్ అన్నారు. గురువారం బోనాల్‌లో వరి పంటలను పరిశీలించారు. వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్, రైతులు స్వామి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

◆ **క్రమబద్ధీకరణ సద్వినియోగం చేసుకోవాలి**

చేగుంట(తూప్రాన్): ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకున్న వారు క్రమబద్ధీకరణ చేయించుకోవాలని తహసీల్దార్ లక్ష్మణబాబు అన్నారు. చేగుంటలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ఇళ్లను నిర్మించుకున్న వారు జీఓ58, 59 ద్వారా రెగ్యులర్ చేయించుకోవాలన్నారు.

◆ **ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత**

కౌడిపల్లి(నర్సాపూర్): ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని శ్రీజ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ మహేష్‌శర్మ సిద్ధాంతి తెలిపారు. గురువారం కౌడిపల్లి మండలం పాంపల్లిలో శ్రీఅభయ ఆంజనేయస్వామి మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. మెట్టు రాములుశర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పురోహితులు హరీష్‌శర్మ, రోహిత్‌శర్మ, నితిన్‌శర్మ, సర్పంచ్ శోభనర్సింగారావ్ పాల్గొన్నారు.

తిరుమల గాయత్రీ మాత వార్షికోత్సవం

నిజాంపేట(మెదక్): చల్మెడలోని శ్రీ తిరుమల గాయత్రి దేవి వార్షికోత్సవంలో మూడో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాయత్రి వార్షికోత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అనంతరం కల్వకుంట గ్రామానికి చెందిన ముత్యాలుకు వికలాంగుల సంక్షేమ పథకం కింద రూ.50వేల చెక్కును ఆమె అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చంద్రపాల్, ఎంపీపీ సిద్ధరాములు, సర్పంచ్ నర్సింహారెడ్డి, ఎంపీటీసీ బాల్ రెడ్డి, భాస్కర్ రావు, పల్లె జితేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ మున్సిపాలిటీ: విద్యార్థిని వైద్య ఖర్చులకు రూ.2,50,000ల ఎల్‌ఓసీని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అందజేశారు. జమ్మికుంటకు చెందిన రజియాబేగం మనుమరాలు సనాఖనం బాసర ట్రిబుల్ ఐటీలో చదువుతుంది. ఇటీవల తీవ్ర అనారోగ్యం పాలైంది. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ ద్వారా మెరుగైన వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన ఎల్‌ఓసి ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి నిరంతరం పాడుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు రాగి వనజ అశోక్, మామిళ్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మెదక్ రూరల్: పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ సుభాశ్‌రెడ్డి



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ సబిత

మెదక్ రూరల్: సర్దన గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి ప్రారంభించారు. రూ.10లక్షలతో సీడీపీ నిధుల నుంచి కేటాయించినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ప్రజలు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మదుల్‌వాయిలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం బూరుగుపల్లిలో ముదిరాజ్‌లు నిర్వహించిన పెద్దమ్మ తల్లి కల్యాణానికి హాజరయ్యారు.

నర్సంపల్లిలో

రామాయంపేట(ఎదక్): నర్సంపల్లిలో ఎంపీపీ చిందం సబిత సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. పనులను త్వరితగిన నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్‌కు ఆమె సూచించారు. సర్పంచ్ బొమ్మగారి భారతమ్మ, పెద్ద తండా సర్పంచ్ చత్రియా నాయక్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బాబు, పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): గౌతాపూర్‌లో గురువారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ స్వరూప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అక్షయ, వార్డు సభ్యులు అశోక్, భూమయ్య, విఠల్, తదితరులు పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్



వరి పొలాలను పరిశీలిస్తున్న ఏఓ శ్రీనివాస్

మెదక్ రూరల్: వరి సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ సూచించారు. గురువారం ర్యాలమడుగు గ్రామంలో వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటకు మెడవిరుపు తెగుల ఉధృతి కనిపిస్తుందన్నారు. దీని నివారణకు హైరక్లోస్ట్రోబిన్ 10 సిఎస్400 మి.లీ లేదా అజాక్సి స్ట్రోబిన్, డైఫెనాకొనజోల్ మిశ్రమ రసాయనం 200 మి.లీ ఎకరానికి పిచికారి చేసుకోవాలన్నారు. ఏఈఓ రాజశేఖర్, పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): వరి పంటకు సోకిన అగ్గి తెగులు నివారణకు రసాయన మందులు పిచికారి చేయాలని చిన్నశంకరంపేట వ్యవసాయ అధికారి లక్ష్మీప్రవీణ్ సూచించారు. గురువారం అంబాజిపేట గ్రామంలోని రైతుల పంటలను వారు పరిశీలించారు.

బీజేపీ శ్రేణుల నిరసన



నిజాంపేటలో బీజేపీ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

నర్సాపూర్: బండి సంజయ్‌కుమార్ అక్రమ అరెస్టును నిరసిస్తూ బీజేపీ నాయకులు నిరసన చేపట్టారు. గురువారం జాతీయ రహదారిపై మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రమేష్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, సురేష్, రఘువీరారెడ్డి, రాజేందర్, బాల్‌రెడ్డి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు చేత పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.

నిజాంపేట(మెదక్): నిజాంపేట బస్టాండ్ సమీపంలో రాస్తారోకో నిర్వహించారు. మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, మహంకాళి, తీగల శ్రీనివాస్ గౌడ్, బోయిన ప్రవీణ్, శంబు శ్రీనివాస్, పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



పెద్ద శంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేట్‌లో జెండా ఎగురవేసిన నాయకులు

పాపన్నపేట(మెదక్): పాపన్నపేటలో మండల పార్టీ అధ్యక్షుడు సంతోష్ జెండా ఎగురవేశారు. ఆకుల సుధాకర్, నీరుడి సాయిలు, బిక్షపతి, భాగేష్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): చండూర్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు దశరథ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్, సత్యం, హరీశ్ నిర్వహించారు.

చేగుంట(తూప్రాన్): చేగుంటలో గురువారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షుడు భూపాల్, నియోజకవర్గ కో కన్వీనర్ గోవింద్, మాజీ సర్పంచులు రఘువీర్, బాల్‌చందర్, ఎంఆర్ రమేశ్, సాయిబాబా పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): దేశ రక్షణ, అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమని జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు రాములు అన్నారు. రవికుమార్, గురప్ప పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): నార్సింగిలో జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, బాల్‌రెడ్డి, బీసీ మోర్చా మండలాధ్యక్షుడు స్వామి, మహిళా మండలశాఖ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, కిసాన్‌మోర్చా మండలాధ్యక్షుడు హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తిలో మండల అధ్యక్షుడు నర్సింలు, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్‌లు మాట్లాడారు. శ్రీనివాస్, నవీన్, భరత్‌రాజ్ పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేటలో మండల అధ్యక్షుడు పట్లోరి పోగుల రాజు, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచర్ల అశోక్, వనం నర్సింహులు, మేడి స్వామి, మహిళ మోర్చ మండల అధ్యక్షురాలు మంజుల, మైనార్టీ మోర్చ మండల అధ్యక్షుడు సయ్యద్, భూపాల్ పాల్గొన్నారు.

పెద్ద శంకరంపేట(మెదక్): మండల అధ్యక్షుడు కోణం విట్టల్ పార్టీ జెండా ఆవిష్కరించారు. శ్రావన్, పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): రంగంపేట బస్టాండ్ ఆవరణలో పార్టీ అధ్యక్షుడు సంబ వెంకటేశం జెండాను ఆవిష్కరించారు. బూత్ కమిటీ సభ్యుడు గిరి, సాగర్, పోచయ్య పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేటలో మండల అధ్యక్షుడు రవిగౌడ్ తెలంగాణలో పార్టీ బలోపేతమవుతుందన్నారు.



చిలప్‌చెడ్(నర్సాపూర్): చండూర్‌లో జెండా ఆవిష్కరించిన నాయకులు